తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
06 ఫిబ్రవరి 2026
పేజీలు : 8

## అందరికీ న్యాయం చేస్తాం, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయండి

### పోటీలో ఉన్న రెబల్స్ కు విత్ డ్రా చేసుకున్న నాయకులకు భరోసా ఇచ్చి కలిసి పని చేయాలని కోరిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 05 (జనంసాక్షి) :** వివిధ డివిజన్లలో పార్టీ టికెట్ ఆశించి టికెట్ రాక పోవడంతో రెబల్స్ గా పోటీ లో ఉన్న అభ్యర్థులు, నామినేషన్ వేసి ఉపసంహరించుకున్న నాయకులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ లో మంత్రి శ్రీధర్ బాబును కలిసారు. ఈ సందర్భంగా పలువురు మంత్రి శ్రీధర్ బాబు తో నాయకులు మాట్లాడుతూ... కష్ట కాలంలో పార్టీ కోసం పని చేసినం మాకు పార్టీ టికెట్ రాకపోవడం బాధాకరమని అన్నారు. ఏదో విధంగా అందరికీ అవకాశం కల్పించి అందరికీ న్యాయం చేస్తామని పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలని మీ మీ డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని పార్టీ అందరికీ న్యాయం చేస్తుందని శ్రీధర్ బాబు సూచించారు. ఈ సమావేశం లో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, వివిధ డివిజన్ల నుండి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాఖ్య లపై

## భగ్గుమన్న వెల్మ సంఘం

### వెల్మ పై కక్ష సాధింపు తగదు..

**జనం సాక్షి రాయికల్ :**
రాయికల్ పట్టణంలోని వెల్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వెల్మ సంక్షేమ సంఘం సభ్యులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అన్ని కులాల, సామాజిక వర్గాల, ప్రజలను సమానంగా చూస్తానని ప్రమాణం చేసి ముఖ్యమంత్రి కాగా రాజ్యాంగబద్ధంగా ఆయన చేసిన ప్రమాణాన్ని తరుచుగా విస్మరిస్తూ వెల్మ కులం మీద విరుచుక పడుతూ వెల్మలపై కాక్ష సాధింపు కు దిగుతున్నారని వ్యక్తులతో రాజకీయ వైరుధ్యాలు ఉంటే అట్టి వ్యక్తులతో చూసుకోవాలి కానీ పదేపదే వెలమ కులాన్ని దూషిస్తూ వ్యాఖ్యలు చేయడం వలన మా మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకపై ఇలాగే ప్రవర్తిస్తే ఊరుకోం అనికాంగ్రెస్ పార్టీలో ఉన్న వెల్మ నాయకులు ఆలోచించి రేవంత్ రెడ్డి ని గట్టిగా నిలదీయాలి అని ఇకనైనా మంచి బుద్ధిని నేర్పాలని హితవు పలికారు.ఆయన రావుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చేస్తున్న వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఐ కమాండ్ దృష్టికి తీసుకుపోయిముఖ్యమంత్రి పై చర్యలు తీసుకునేలా చేయాలని సూచించారు.ఇకనైనా ముఖ్యమంత్రి తీరు మార్చుకోకుంటే వచ్చే ఎన్నికలల్లో మా వెల్మల సత్తా ఎందో చూపిస్తామని హెచ్చరించారు.కేసీఆర్ వేల్మ జాతిలో పుట్టి తెలంగాణ రాష్ట్రం రావడానికి చేసిన కృషి వలన ఆయనను జాతి పిత అని అభిమానులు గౌరవంగా సంభోదిస్తే మీకు వచ్చిన భాధ ఎంది అని ప్రశ్నించారు.పదేపదే వెల్మ జాతిని కించపరుస్తూ ఉంటే చట్టపరంగా న్యాయబద్ధంగా వెళ్లేందుకు కూడ వెనుకడుగు వేయమని చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో దుగ్యాల రాజేశ్వర్ రావు, యాచమనేని శ్రీనివాసరావు, సంతోష్ రావు, జకిలేటి హరీష్ రావు, జకిలేటి రాజశేఖర్ రావు, ప్రశాంత్ రావు, యాచమనేని కిరణ్ రావు, లక్ష్మణ్ రావు, దాసరపు వేణు రావు, కరుణాకర్ రావు, దుగ్యాల రమాపతి రావు, దుగ్యాల శ్రీనివాస్ రావు, సాగర్ రావు,రత్నాకర్ రావు మండల వెలమ సభ్యులు పాల్గొన్నారు.

## ఆక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**కథలాపూర్, ఫిబ్రవరి 5(జనంసాక్షి)**
కథలాపూర్ మండల పరిధిలోని బొమ్మెన గ్రామ శివారు లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న బొమ్మెన గ్రామానికి చెందిన డ్రైవర్ అయిన చిన్నవేని రమేష్ /తండ్రి పెద్ద నర్సయ్య అనునతడు ఎలాంటి ప్రభుత్వ అనుమతులుట లేకుండా తన యజమాని పిడుగు ప్రతాప్ రెడ్డి ట్రాక్టర్ యొక్క ఇంజన్ నెంబర్.డి బి 4203/ఎస్ హెచ్ ఎఫ్ 21582 అను దాని ద్వారా ఇసుక ను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని అట్టి డ్రైవర్ పై మరియు యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్సై రవికిరణ్ తెలియజేయడం జరిగింది.



## రాయికల్ మండలం
## ఉపసర్పంచ్ల ఫోరమ్ ఎన్నిక



**జనంసాక్షి రాయికల్ :** రాయికల్ మండల ఉప సర్పంచ్ల ఫోరమ్ ఎన్నికలు శాంతి యుతంగా నిర్వహించగా, కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ ఎన్నికల్లోఅధ్యక్షులుగా, మూగల సంజీవ చారి, ఉపాధ్యక్షులుగా, భూక్యా శంకర్ నాయక్,మరియు అల్లెపు గంగాధర్ప్రధాన కార్యదర్శిగా, ఎండీ చంద్ పాషా, కోశాధికారిగా, మధుపాక నారాయణను సభ్యులు ఎన్నుకున్నారు. అదేవిధంగా సలహాదారులుగా, మాలోతు సూర్య, కాయితీ సంజీవ్, అర్మురి లక్ష్మీనారాయణ, గుగ్గవత్ శ్రీనివాస్లను నియమించారు. ఫోరమ్ కార్యవర్గ సభ్యులుగా బోడ రాజకుమార్, బానవత్ రవి, కొంపెల్లి ప్రియాంక, అల్లెపు నర్సయ్య, కుర్ర మల్లయ్యలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ... ఉపసర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, మండల స్థాయి అభివృద్ధికి ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. ఎన్నికల అనంతరం సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు.

### రోడ్డుమధ్యలో గుంత..

## ఆదమరిస్తే చింత..

**ముత్తారం ఫిబ్రవరి 05(జనంసాక్షి):**
మండల కేంద్రం నుంచి కాసర్ల గడ్డ వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది.ఆ రహదారి మీదిగా వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు అనేకమంది ప్రజలు ప్రయాణికులు తిరుగుతూ ఉంటారు.ఇలా రోడ్డుకు మధ్యలో గుంత ఉండడం ద్వారా ప్రమాదాలు ముంచుకొచ్చే అవకాశాలు కనిపిస్తున్న పట్టించుకోని అధికారులు, అలాంటి గుంతలు ఎన్నో ఉన్న చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు,అదే రహదారిపై నుంచి మండల కార్యాలయానికి ప్రజలు అధికారులు నిత్యం వెళుతూ ఉంటారు. నిత్యం వాహనాలు ప్రయత్నిస్తూనే ఉంటాయి. మిట్ట మధ్యాహ్నమే తప్పని,తిప్పలు రాత్రి సమయంలో వాహనదారులు ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తూ ఉంటారు. అంతుచిక్కని ప్రమాదాలు చోటు చేసుకోక ముందే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని అధికారులను ప్రయాణికులు కోరుతున్నారు.



## ముఖ్యమంత్రిని కలిసిన కేకే మహేందర్ రెడ్డి

**ముస్తాబాద్ ఫిబ్రవరి 5 (జనంసాక్షి)**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం ప్రజాపాలన ప్రజా సభలో సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ఇల్లందు క్లబ్‌లో అభినందన కార్యక్రమం



**గోదావరిఖని, జనంసాక్షి :** గత నెలలో ఆర్జీ.1 లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బొమ్మల కొలువు విజయవంతమైన సంధర్భంగా ఇల్లంద్ క్లబ్లో అభినందన కార్యక్రమం నిర్వహించడము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ.1 జియం లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, ఆర్జీ రీజియన్ క్వాలిటి జియం సుజోయ్ మజుందర్, రెస్క్యూ జియం శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా అనిత లలిత కుమార్ మాట్లాడుతూ బొమ్మల కొలువులో మన తెలంగాణా సంస్కృతి సంప్రదాయం ఉట్టి పడేలా ఉన్నాయని సాదారణమైన పురాతన చేతి పనిముట్లు, గతకాలపు చేదా బావి, వరి పొలము నాటు వేయుట, సంక్రాంతికి భోగి పండ్లు పోసే కార్యక్రమం, లేడిస్ క్లబ్ సభ్యులు ప్రదర్శించిన దశావతారాల ప్రదర్శన వివిధ డ్యాన్స్ పోగ్రాం మరియు సమ్మక్క సారలమ్మ గద్దెలు ప్రాచీన వస్తువులు ఇలా అన్నిఅందరిని ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ విధంగా పల్లెటూరి వాతావరణన్ని సృష్టించి పూర్వపు చరిత్రని ప్రస్తుత వారికి తెలిపేలా బొమ్మల కొలువులో పాల్గొన్న లేడిస్ క్లబ్ సభ్యులు, సహకరించిన సంబంధిత అధికారులు, ఉద్యోగులు, సివిల్ డిపార్ట్మెంట్ వారు, ఫారెస్ట్ డిపాట్మెంట్ వారు, వర్క్ షాప్ వారు, పెయింటర్స్, డాన్స్ కొరియోగ్రఫేర్, డాన్స్ మాస్టర్, కమ్యూనికేషన్ సెల్ సభ్యులకు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి బహుమతుల ప్రదానోత్సవం చేయడం జరిగింది. ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అభినందనలు తెలిపారు.

## యజ్ఞ యాగాలు మానవళి సుభిక్షతకు తోడ్పాటు

### సంపూర్ణ యజుర్వేద స్వాహాకార యజ్ఞంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** యజ్ఞ యాగాలు సమస్త జీవులను సుభిక్షంగా ఉంచడానికి తోడ్పడ తాయని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం మంథనిలోని శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న సంపూర్ణ యజుర్వేద సహకార యజ్ఞంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ ఆమ్నాయ వర్ధిని సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఎంతో గొప్పదని తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రంగా విరసిల్లుతున్న మంత్రపురిలో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తుండడం సంతోషకరమన్నారు. శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయాల పునరుద్ధరణకు త్రికరణ శుద్ధితో కృషి చేస్తున్న లోకే మనోహర్ లోకే శరత్ లను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం వేద పండితులు మంత్రి శ్రీధర్ బాబును శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఈనెల 2 నుండి 7 వరకు శ్రీ గాయత్రి జప సహిత కృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ కృష్ణ యజుర్వేద సహకార యజ్ఞము ఘనంగా నిర్వహిస్తున్నారు. వేద పండితులు అచలాపురం దుద్దిల్ల మనోహర్ శర్మ, వొజ్జల గణేష్ శర్మ ఆధ్వర్యంలోని శ్రీ ఆమ్నాయ వర్ధిని సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వేద పండితుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## సిఎం కప్ క్రీడల పోటీల్లో మెరిసిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు



**ముత్తారం ఫిబ్రవరి 05(జనంసాక్షి)** మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా ఈనెల3,4తేదీల లో మండల అభివృద్ధి అధికారి,మండల విద్యాధికారి హరిప్రసాద్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల విద్యార్థులకు క్రీడ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలో ఉన్న తెలంగాణ ఆదర్శపాఠశాల విద్యార్థులు వాలీబాల్ విభాగంలో మొదటి బహుమతి,ఖోఖో,కబడ్డీ,అథ్లెటిక్స్ విభాగంలో బహుమతులు సాధించి ప్రశంసాపూర్వకమైన సత్తా చాటి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. క్రీడలలో పాల్గొని బహుమతులు గెలుపొందిన విద్యార్థులను, పిఈటీ స్వప్న ను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కేసరి సంతోష్ కుమార్ గురువారం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శివరాత్రి ఉత్సవాలపై సమీక్ష



**జనం సాక్షి రాయికల్ :**మండలంలోని కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయం లో నిర్వహించే శివరాత్రి జాతర ఉత్సవాలపై ఆలయ కమిటీ నిర్వాహకులు మండల అధికారులతో గురువారం ఆలయ ప్రాంగణంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ నాగార్జున మరియు ఎస్సై సుధీర్ రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా తాగునీరు, టాయిలెట్లు, మెడికల్ కిట్లు, బస్సు రవాణా సౌకర్యాలు మరియు అంబులెన్స్ సౌకర్యాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎస్సై సుదీర్ రావు మాట్లాడుతూ...ఉత్సవాలను నిర్ణీత సమయానికే నిర్వహించేలా ఆలయ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. జాతర ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉత్సవాల్లో అందరూ పోలీసు వారికి సహకరించాలని జాతర ఉత్సవాలకు ఆటంకం కలిగించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కొత్తపేట సర్పంచ్ మీనుగు అంజయ్య మాట్లాడుతూ జాతర ఉత్సవాలకు అధికారులతో పాటు గ్రామ ప్రజలందరూ సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అలాగే రాత్రిపూట నడిచే కొత్తపేట – జగిత్యాల బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఆర్టీసీ అధికారి ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుష్మ, ఆలయ ఈవో విక్రమ్, వైద్యాధికారి సతీష్,ఆర్టీసీ అధికారి రవీందర్,ఆలయ కమిటీ చైర్మెన్ దానవేని రాము, డైరెక్టర్లు వెంకట్, సత్తన్న, సత్యనారాయణ, ముత్యం, కొత్తపేట సర్పంచ్ రాజగంగు – అంజయ్య, ఒడ్డెర కాలనీ సర్పంచ్ చంద్రశేఖర్ లతో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ఒక ఫోన్ కాల్..ఒక మెసేజ్ చాలు

- భయం వీడండి ఫిర్యాదు చేయండి
- మహిళల భద్రతకు భరోసా.. అండగా రామగుండం షీ-టీమ్స్
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**గోదావరిఖని, జనంసాక్షి :**ఒక ఫోన్ కాల్ చేయండి .. ఒక మెసేజ్ పంపండి.. భయం వీడండి ధైర్యంగా ఫిర్యాదు చేయండి. మహిళలు, బాలికల భద్రతకు భరోసాగా, అండగా రామగుండం షీ టీమ్స్ ఎప్పుడూ అందుబాటులో ఉంటాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.రామగుండం కమిషనరేట్ పరిధిలో మహిళలు,బాలికల భద్రత కోసం షీటీమ్స్ నిరంతరంగా సేవలు అందిస్తున్నాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పోలీస్ శాఖపై,షీ టీమ్స్‌పై నమ్మకం,భరోసాతో మహిళలు,బాలికలు తమపై జరుగుతున్న వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయడానికి ముందుకు వస్తున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోందన్నారు.రామగుండం కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి జోన్‌లో ఒక షీ టీమ్, మంచిర్యాల జోన్ పరిధిలో రెండు షీ టీమ్స్ పనిచేస్తున్నాయి. మహిళలు,బాలికలు, పిల్లలను ఎవరు అయినా వేధిస్తే వెంటనే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు.షీ టీమ్ వాట్సాప్ నంబర్: 6303923700పెద్దపల్లి జోన్ షీ టీమ్: 8712659386మంచిర్యాల జోన్ షీ టీమ్: 8712659385అదేవిధంగా డయల్ 100కు కాల్ చేయవచ్చని సూచించారు. మహిళలు,బాలికలు సురక్షిత ప్రయాణం కోసం టీ–సేఫ్ (ట్రావెల్ సేఫ్) యాప్‌ను వినియోగించుకోవాలని కోరారు. జనవరి నెలలో షీ టీమ్స్ చేపట్టిన కార్యక్రమాల వివరాలు:జనవరి నెలలో షీ టీమ్స్‌కు మొత్తం 56 ఫిర్యాదులు అందాయి.వాటిలో 13 ఫిర్యాదులు రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్, డయల్ 100 ద్వారా, ప్రత్యక్షంగా పెద్దపల్లి, మంచిర్యాల షీ టీమ్ కార్యాలయాలకు అందాయి.43 రెడ్ హ్యాండెడ్ కేసులు డీకాయ్ ఆపరేషన్లలో నమోదు అయ్యాయి.అందిన 13 ఫిర్యాదులపై:ఎఫ్ఐఆర్ నమోదు 01,పెటీ కేసులు 08, కౌన్సిలింగ్ 04,పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాల్లోని ప్రజా ప్రదేశాలు, పార్కులు, షాపింగ్ మాల్స్ తదితర ప్రాంతాల్లో షీ టీమ్స్ డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 43 మందిని పట్టుకున్నారు.వీరిపై పెటీ కేసులు నమోదు చేసి, కౌన్సిలింగ్ ఇచ్చి, తల్లిదండ్రుల సమక్షంలో హెచ్చరించారు.43 రెడ్ హ్యాండెడ్ కేసుల వివరాలు:పెటీ కేసులు02, కౌన్సిలింగ్35,కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించినవి 06,జనవరి నెలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు:పెద్దపల్లి జిల్లా21,మంచిర్యాల జిల్లా 28, మొత్తం49, హాట్‌స్పాట్ తనిఖీలు:పెద్దపల్లి జిల్లా 95,మంచిర్యాల జిల్లా 129, మొత్తం?224 అవగాహన నిర్వహించామని సిపి పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని కూర గాయల మార్కెట్ సమీపం లోని రాంరెడ్డి కాంప్లెక్స్ తీసుకువచ్చినటువంటి మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి పార్థివదేహాన్ని గురువారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాంరెడ్డి గ్రామ సర్పంచిగా, ఎంపీపీగా, శాసనస భ్యునిగా ఆయన మంథని నియోజకవర్గానికి ఎనలేని సేవ చేశారనీ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## ఐకెపి కొనుగోలు కేంద్రానికి స్థలం ఇవ్వాలని ఎమ్మార్వో వినతి పత్రం

**ముస్తాబాద్ ఫిబ్రవరి 5( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా సర్పంచి భూక్య సరిత రవి నాయక్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కు కలిసి సేవలో తండ గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వ స్థలం ఇప్పించాలని వినతి పత్రం ద్వారా విన్నవించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరిత మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ ఏర్పడ్డ నుండి ఇప్పటివరకు కొనుగోలు కేంద్రం లేకపోవడం వలన రైతులకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది ఇప్పటికైనా ప్రభుత్వ అధికా రులు చొరవ తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాన్ని అందించాలని ప్రభుత్వ అధికారులు కోరారు.



# బిఆర్ఎస్ హయాంలోనే మంథని పట్టణ అభివృద్ధి

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మంథని పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపించామని, మరింత అభివృద్ధి కోసం భీఆర్ఎస్ అభ్యర్థులను ఎన్నుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కోరారు. మంథని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బాగంగా గురువారం మున్సిపల్ పరిధిలోని పవర్ హౌస్ కాలనీ, చైతన్యపురి కాలనీ, శ్రీరామ కాలనీ లో ఆయన అభ్యర్థులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. పదేళ్ల క్రితం మంథని పట్టణం ఎంత వెనుకబాటులో ఉండేదో, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాను ఎమ్మెల్యేగా పట్టణ అభివృద్ధికి చేసిన కృషిని గమనించాలని అన్నారు. పట్టణ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశామని, అలాగే మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా, మున్సిపల్ చైర్ పర్సన్‌గా పుట్ట శైలజ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అభివృద్ధి, ప్రజాసంక్షేమం, సమస్యల పరిష్కారం కావాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను ఆదరించి ఆశీర్వదించాలని, పేద బడుగు బలహీనవర్గాల కోసం తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టణ ప్రజలకు జరిగిన మేలు ఏంటో ఆలోచించి ఓట్లు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మానసిక ఆరోగ్యం మాదకద్రవ్యాల నిరోధకం అనే అంశంపై అవగాహన సదస్సు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం మానసిక ఆరోగ్యం మాదకద్రవ్యాల నిరోధకం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపల్ పి. మాధవి తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ, ఎక్సైజ్ శాఖ ల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థుల్లో ఉన్నత లక్ష్యాల వైపు మళ్లించేందుకు కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. క్రమశిక్షణాయుతమైన ప్రణాళిక బద్ధ చదువు విద్యార్థుల్లో ఉన్నత లక్ష్యాల వైపు కొనసాగిస్తుందని అన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం మానవాళికి ఎంతో ముఖ్యమని, విద్యార్థులకు పరీక్షా కాలంలో అతి ముఖ్యమైనదని వివరించారు. పరీక్షా కాలంలో విద్యార్థులకు ఎదురయ్యే మానసిక ఆరోగ్య సమస్యలపై వివరిస్తూ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వచ్చే అవరోధాలను అధిగమించాలని విద్యార్థులకు సూచించారు. కష్టతరమైన సబ్జెక్టులను మొదటగా ప్రణాళిక వేసుకొని పూర్తి చేసుకోవాలని, ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. టీనేజ్ లో వచ్చే ఆకర్షణ, మొబైల్ వినియోగం, మత్తుపదార్థాలకు లోనవ్వడం లాంటి వాటి జోలికి వెళ్లకుండా జాగ్రత్త పడాలని, భవిష్యత్తులో చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రపంచంలో అత్యధిక యువత రోడ్డు ప్రమాదాల ద్వారా మరణిస్తే, ఆ తర్వాతి స్థానం డిప్రెషన్ కారణమని వివరించారు. డిప్రెషన్ కి లోనవ్వకుండా ఉండేందుకు విద్యార్థులు యోగా, మెడిటేషన్ వంటి కార్యక్రమాలను చేయాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలంటే చదువు ఒక్కటే మార్గమని తెలిపారు.గౌరవ అతిథిగా హాజరైన ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్ మాట్లాడుతూ.పరీక్షలు అంటే విద్యార్థులు భయ పడకూడదని తక్కువ మార్కులు వచ్చాయని, ఫెయిల్ అయ్యామని చింతించాల్సిన అవసరం లేదని, మరొక్క అవకాశం ఉంటుందని విద్యార్థులకు తెలిపారు. జీవితంలో సాధించాల్సినవి చాలా ఉన్నాయని, ముందే ఓ నిర్ణయానికి వచ్చి కృంగిపోవద్దని సూచించారు. భవిష్యత్తులో విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడద్దని, శత్రు దేశాలు, భారతదేశంపై చేసే మరో యుద్ధమే ఈ డ్రగ్స్ కి అలవాటు చేయడమన్నారు. అత్యధికంగా పంజాబ్ రాష్ట్రంలో ఆర్మీకి వెళుతుంటారని అటువంటి రాష్ట్రంలో 60 శాతం మేర డ్రగ్స్ కు బానిసలు కావడానికి పక్క దేశం వారు కారణమయ్యారని విద్యార్థులకు వివరించారు. శత్రు దేశాలు చేసే కుట్రలో డ్రగ్స్ కూడా ముఖ్య పాత్ర పోషిస్తుందని, ఉన్నత చదువులు వెళ్లే సమయంలో వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని ముందస్తుగా సూచిస్తున్నట్లు పేర్కొన్నారు.అంతకుముందు జిల్లా సోషల్ వర్కర్ డా.రాహుల్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమమన్నారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మారడానికి, విద్యార్థుల్లో చదువు పట్ల ఇష్టాన్ని పెంచే యోచనలో మానసిక ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి మానసిక సమస్యలు తలెత్తిన టెలి మానస్14416 సంప్రదించాలని, డ్రగ్స్ సంబంధిత సమాచారం14446 తెలిస్తే ఉపాధ్యాయుల ద్వారా తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది దేవా, రాఘు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజాపూర్ గ్రామంలో డీఎల్పీఓ విచారణ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం డీఎల్పీఓ కొమురయ్య విచారణ చేపట్టారు. డిసెంబర్ 30వ తేది, గత నెల 1వ తేదిన పంచాయతీ కార్యదర్శిపై గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య కలెక్టర్ కు, డీపీఓకు ఫిర్యాదు చేశారు. కార్యదర్శి ఇంటి పన్నులు వసూలు చేసి గ్రామ అభివృద్ధి కోసం కాకుండా స్వంత అవసరాలకు వాడుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గురువారం డీఎల్పీఓ విచారణ చేపట్టారు. గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య మాట్లాడుతూ.. గత సర్పంచుల పదవీ కాలం ముగిసిన తర్వాత పంచాయతీ సెక్రటరీ కనీస అభివృద్ధి పనులు చేపట్టకుండా బిల్లులు స్వంతంగా వాడుకున్నారన్నారు. అంతేకాకుండా పంచాయతీ సిబ్బందిని బెదిరింపులకు గురి చేస్తూ వారిపై పలుమార్లు చేయి కూడా చేసుకున్నాడని అధికారికి వివరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా పంచాయతీ కార్యదర్శి తమపై చేయి చేసుకున్నాడని డీఎల్పీఓ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. బుధవారం రాజాపూర్ గ్రామంలో బుధవారం కలెక్టర్ పర్యటన ఉన్న కనీస ఏర్పాట్లు చేయకుండా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్యాలయానికి ఆలస్యంగా వచ్చాడని వివరించారు. ప్రోటోకాల్ విస్మరిస్తూ సర్పంచ్ కు గానీ సర్పంచ్ పేరుతో కానీ కనీస సమాచారం ఇవ్వకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని డీఎల్పీఓ కు సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, సిబ్బంది సమాధానాలు విన్న డీఎల్పీఓ దీనిపై కలెక్టర్ కు నివేదిక అందజేస్తానని వెల్లడించినట్లు సర్పంచ్ తెలిపారు. ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్, ఏఎంసీ డైరెక్టర్ పుల్లల సతీష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నాలుగు హుండీల లెక్కింపు ద్వారా రూ. 46 వేల 900

### హుండీల లెక్కింపు ఆదాయాన్ని ప్రకటించిన ఈవో కాంతరెడ్డి..జాతర కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి** :పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సమీప గోదావరి నది ఒడ్డున జరిగిన మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర భక్తుల మొక్కులు ఇంకా చెల్లించడంతో పౌర్ణమి సందర్భం గా నాలుగు గద్దెల వద్ద నాలుగు హుండీలను ఎండోమెంట్ శాఖ వారు ఏర్పాటు చేశారు నిన్నటి వరకు వచ్చిన హుండీలలో వేసిన ఆదాయాన్ని గురువా రం సారలమ్మ గుడి వద్ద ఆ హుండీలు లెక్కింపు జరిగింది ఇందులో లెక్కింపు అనంతరం నోట్ల రూపేనా 39, 260 రూపాయలు అలాగే నాణెముల ద్వారా 7640 వచ్చాయి మొత్తం 46వేల తొమ్మిది వందల రూపాయలు ఈ నాలుగు హుండీల ద్వారా ఆదాయం వచ్చినట్టు తెలిపారు అలాగే ఇందులో నాలుగు గ్రాముల 900 మిల్లీగ్రాముల వెండి వచ్చింది అన్నారు జనవరి 28 నుండి 31 వరకు జరిగిన జాతరలో యూపీఐ బ్యాంకు స్కానర్ ద్వారా 2923రూపాయలు బ్యాంకు ఖాతాలో జమైనట్లు వివరాలను తెలిపారు ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎండోమెంట్ ఏసి సుప్రియ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఎండోమెంట్ ఆఫీసర్ కాంత రెడ్డి వన్ టౌన్ ఏ ఎస్ ఐ సంజీవులు పాల్గొనగా జాతర కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి జనరల్ సెక్రెటరీ బంగారి రాజయ్య సీనియర్ సభ్యులు జగిన బోయిన కనకయ్య ఏ మల్లేష్ టంగుటూరి కొమురయ్య జాతర పిఆర్ఓ పారుపల్లి రాజలింగం పూజ కమిటీ సభ్యులు మొక్క రాజయ్య రామచందర్ నగేష్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# హత్యా నిందితుల్ని వెంటనే శిక్షించాలి



**మెట్ పల్లి ఫిబ్రవరి 5(జనం సాక్షి )**చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యురాలు అయిన న్యాయవాది స్వప్న ని హత్య చేసిన నిందితుల్ని వెంటనే శిక్షించాలని మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి డిమాండ్ చేసారు. నిన్న జరిగిన స్వప్న హత్యపై గురువారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధుల బహిష్కరణ చేసారు. అనంతరం హత్యకి గురైన స్వప్న కి మద్దతుగా న్యాయవాదులు నినాదాలు చేసారు. న్యాయవాదులపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్, సాంస్కృతిక కార్యదర్శి మెడిచేల్మల సుమలత, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, బద్దం గంగాధర్, గండ్ర ప్రవీణ్ రావు, కుమారం శ్రీనివాస్, కోటగిరి వెంకట స్వామి, బోద లక్ష్మణ్, పోలకొండ దయాకర్ వర్మ, కట్టా నర్సాగౌడ్, రాంపల్లి జగన్, జేడి సుధాకర్, గుమ్మడి రాజేశ్వర్, తలారి రాజశేఖర్, నత్తి రాజశేఖర్, హరిభూషన్, అశోక్, పురుషోత్తం ఉన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

### మంథని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** ఈనెల 11న జరగబోయే మంథని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రజలను కోరారు. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని 2వ, 3వ, 5వ, 6వ, వార్డులలో సంబంధించిన అంబేద్కర్ నగర్, ముత్యాలమ్మవాడ, బోయినపేట, దుబ్బగూడెం, గొల్లగూడెం వాడల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, నాయకులతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరచినటువంటి అభ్యర్థులను చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి మంథని పట్టణ సమగ్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు గట్టి బుద్ధి చెప్పాలి :అయేషా ఫాతిమా



**బోధన్, ఫిబ్రవరి 5 ( జనంసాక్షి ) :** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికలలో బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించి గట్టి బుద్ధి చెప్పాలని ఆయేషా ఫాతిమా పిలుపుని చ్చారు. గురువారం పట్టణంలోని 22వ వార్డు అభ్యర్థి షేక్ ఇంతియాజ్ హుస్సేన్, 5వ వార్డు అభ్యర్థి అబిద్ పాషా ల విజయం కోసం ఆమె ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలకు సమితిత న్యాయం చేయడంతో పాటు ఎలాంటి లోటు లేకుండా ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకోవడం జరిగిందన్నారు. అయితే కేసీఆర్ అమలు చేసిన ఏ పథకాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అందించకపోవడంతో పాటు వారు చెప్పిన పథకాలను సైతం అందించిన దాఖలాలు లేవని ఆమె ఆరోపించారు. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించి ప్రజల కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అయేషా ఫాతిమా కోరారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## భూమి వివాదంలో రైతు ఆందోళన



**ముస్తాబాద్ జనవరి 5 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా గ్రామానికి చెందిన దారంసోత్ రాజవ్వ గురువారం రోజున తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆత్మహత్యకు ప్రయత్నం చేయడం కలకలం రేపింది. సర్వే నంబర్లు 73 మరియు 196లకు చెందిన తమ వ్యవసాయ భూమి గత 50 సంవత్సరాలుగా తమ కబ్జాలో ఉందని ఆమె తెలిపారు.ఈ భూమిని కల్వకుంట్ల సుజాత అనే వ్యక్తి గోవింద్ నాయక్, రాజు, మహేందర్ పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయిస్తున్నట్లు సమాచారం రావడంతో, తమ భూమి తమకు దక్కదనే భయంతో తీవ్ర మనోవేదనకు గురై ఈ చర్యకు పాల్పడినట్లు బాధితురాలు రాజవ్వ పేర్కొన్నారు. ఈ ఘటన సమయంలో అక్కడున్న ప్రజలు వెంటనే స్పందించి ఆమెను అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది.ఈ సందర్భంగా రాజవ్వ మాట్లాడుతూ, తమ భూమి విషయంలో ఎవరు జోక్యం చేసుకున్నా ఊరుకోబోమని స్పష్టం చేశారు. సంబంధిత భూమిని సర్వే చేయించి తమకే న్యాయం చేయడంతో పాటు పట్టా పాసుపుస్తకాలు కూడా మంజూరు చేయాలని తహసీల్దార్‌ను కోరారు.ఈ ఘటనపై తహసీల్దార్ రాంచందర్ వెంటనే స్పందిస్తూ, ఎలాంటి అక్రమ రిజిస్ట్రేషన్లు జరగనివ్వబోమని హామీ ఇచ్చారు. సరైన నిర్ధారణ చేసి బాధితులకు న్యాయం చేస్తానని తెలిపారు. ఆయన హామీతో రాజవ్వతో పాటు బాధితులు శాంతించి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## మానవత్వం చాటుకున్న నాయబ్ తహశీల్దార్ షఫీ



ముత్తారం ఫిబ్రవరి 05(జనంసాక్షి )ముత్తారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ నాయబ్ తహశీల్దార్ షఫీ మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు.ముత్తారంలో విధులు నిర్వహించుకొని పెద్దపెల్లి జిల్లా కేంద్రానికి వెళ్తున్న సమయంలో మంథని-పెద్దపెల్లి ప్రధాన రహదారి రాఘవాపూర్ గ్రామ వద్ద గుర్తు తెలియని వ్యక్తి గాయపడి రోడ్డుపై పడిపోయి ఉన్నాడు. ప్రమాదాన్ని గమనించిన నాయబ్ తహశీల్దార్ షఫీ వెంటనే తన ద్విచక్ర వాహనాన్ని అపి108 కి కాల్ చేశారు. గాయపడిన వ్యక్తిని 108లోకి ఎక్కించి ప్రాణాలు కాపాడారు.. ఆపదలో ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్న షఫీ కి ప్రయాణికులు గ్రామస్తులు ప్రశంసించటం తోపాటు నిండు ప్రాణాన్ని కాపాడారని మెచ్చుకున్నారు. ఇలాంటి ఘటనలు ఇతరుల్లో స్ఫూర్తి నింపుతాయని అంటున్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకే రోజులో 53 మందికి కోర్టు శిక్షలు, 1,00,000 జరిమానా విధింపు

### వివరాల వెల్లడించిన జిల్లా ఎస్పీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (జనం సాక్షి)**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఏడుగురికి జైలు శిక్ష: ఆరుగురికి ఒక రోజు, ఒకరికి మూడు రోజుల జైలు ప్రజల భద్రతకే పోలీసుల కృషి మద్యం మత్తు వద్దు, సురక్షిత ప్రయాణమే లక్ష్యం కావాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు.జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమవుతూ అనేక ప్రాణనష్టాలు, కుటుంబాల దుఃఖాలకు దారి తీస్తున్న నేపథ్యంలో కామారెడ్డి జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ, పట్టుబడిన వాహనదారులను కోర్టులో హాజరు పరుస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.ఈ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కోర్టు మొత్తం 53 మందికి శిక్షలు విధించింది పోలీస్ స్టేషన్ వారీగా కేసుల వివరాలు: కామారెడ్డి 14, దేవుపల్లి,6, బిచ్కుంద5, బీబీపేట్1, రాజంపేట్ 2, దోమకొండ1, బాన్సువాడ5, బీర్కూర్2, నస్రులాబాద్6, నిజాంసాగర్7, పిట్లం4 కేసులు నమోదు అయ్యాయి. మొత్తంఆత కేసులు 53మొత్తం జరిమానా: 1,00,000. జైలు శిక్షలు: 6 మందికి ఒక రోజు 1 వ్యక్తికి మూడు రోజులు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ మీ కుటుంబం, ఇతరుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ నిర్లక్ష్యం వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు, మరికొందరు వికలాంగులై జీవితాంతం బాధపడుతున్నారు. వాహనదారులు మద్యం మత్తులో వాహనం నడపకుండా సురక్షిత ప్రయాణం చేయడమే కామారెడ్డి జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వాహన తనిఖీలు

### మెట్ పల్లి చెక్ పోస్ట్ ని సందర్శించిన ఎస్పీ అశోక్ కుమార్

### ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**మెట్ పల్లి, ఫిబ్రవరి 5(జనం సాక్షి)**మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా,నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు.ఈ సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని చెక్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ గారు ఆకస్మికంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న వాహన తనిఖీలను పరిశీలించారు. చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, అక్రమ నగదు, మద్యం, ఉచిత పంపిణీలు, ఇతర ప్రలోభాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని తెలిపారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో అనుమానాస్పద వాహనాలు, అక్రమ నగదు, మద్యం తదితర నిషేధిత వస్తువుల రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సరైన ఆధారాలు లేకుండా భారీ మొత్తంలో నగదు తీసుకెళ్తే సీజ్ చేయడం జరుగుతుందని, అత్యవసర అవసరాల కోసం నగదు తీసుకెళ్తే తగిన బిల్లులు, సంబంధిత పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని కీలక ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిరంతర వాహన తనిఖీలు కొనసాగుతాయని, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజలు శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ గారు కోరారు.ఇందులో భాగంగా డీఎస్పీ రాములు, మెట్‌పల్లి సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ కిరణ్ కుమార్, చెక్‌పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ సంక్షేమ పథకాలను అస్త్రాలు గా మార్చుకోండి



**చొప్పదండి, ఫిబ్రవరి 5 (జనం సాక్షి):** తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అస్త్రాలుగా మార్చుకొని ఎన్నికలలో ప్రచారం చేసి గెలుపొందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభ్యర్థులకు సూచించారు .గుమ్లాపూర్ లో జరిగిన ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమం కు హాజరైన ఆయన కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఇవి కార్యకర్తల ఎన్నికలని కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు .ఈ ఎన్నికలను నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు .రెండేళ్లల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని ,ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని అన్నారు .అధికార పార్టీలో టికెట్ ఆశించే వాళ్లు ఎక్కువగా ఉండటం సహజమని ఎంతో మంది పోటీ పడ్డా.. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ దక్కడం మీ అదృష్టమని పేర్కొన్నారు. ఒక్క ఓటు కూడా గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని అభ్యర్థులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు .టికెట్ రానివారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు.పదేళ్లు గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోయినా మన ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించామని ,పేదలకు సన్న బియ్యం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ,మహిళా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు అందించామని,పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించామని, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, పట్టణ ప్రాంతాల్లో మన ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, చేకూర్చిన లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ,రాజకీయాల్లో డబ్బులతో కాదని నమ్మకంతోనే గెలుస్తామని ప్రజలకు నమ్మకం కలిగిస్తే ఆ నమ్మకమే అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుందని అన్నారు.అనంతరం రూ.45.15 కోట్లతో కరీంనగర్ జిల్లా రామడుగులో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు, రూ. 5 కోట్లతో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్,,ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, మక్కాన్సింగ్ ఠాగూర్, విజయ రమణారావు ,కవంపల్లి సత్యనారాయణ, సంజయ్ కుమార్, ఎమ్మెల్సీలు నాయిని రామచంద్ర రెడ్డి ,బల్మూరు వెంకట్, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ నేరెళ్ల శారద, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాజీ ఎమ్మెల్యేలు కోడూరు సత్యనారాయణ గౌడ్, ఆరెపల్లి మోహన్ జిల్లా నాయకులు ప్రణవ్ ,ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడుల రద్దుకు



## 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక తిలక్ నగర్ హెచ్ఎంఎస్ కార్యాలయంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశం హెచ్ ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిహాజ్ అహ్మద్అధ్యక్షతన జరిగినది. సమావేశానికి హాజరైన కార్మిక సంఘాల నాయకులు, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, శ్రామిక శక్తి గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం . రాష్ట్ర ప్రధాన కార్యదర్శి(ఐఎఫ్టియు) మాతంగి రాయమల్లు. ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కే. విశ్వనాథ్ , టి ఎన్ టి యు సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబాల మహేందర్ పాల్గొన్నారు.అనంతరం సమ్మె వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. 4 లేబర్ కోడ్ ల రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని తీర్మానించారు. ఐక్యవేదిక తీర్మానాలు సింగరేణి బొగ్గు గనులపై గేట్ మీటింగులు.4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 6న జేడీకే.2. ఇంక్లైన్లో గేటు మీటింగ్ నిర్వహించనున్నారు. ఈనెల 7న ఐ కె 1 ఏ శ్రీరాంపూర్ డివిజన్లో, 9న భూపాల్ పల్లి కేటీకే ఐదో ఇంక్లైన్లో, 10న వీకే ఓసి కొత్తగూడెం మెయిన్ సెంటర్లో సభలు నిర్వహించాలనీ నాయకులు తెలిపారు.కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు సమిష్టిగా తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులు. శ్రామిక శక్తి గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం. రాష్ట్ర అధ్యక్షులు. జి రాములు. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు. ఏ. బీరయ్య, రామగుండం బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ దబ్బెట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలే అభ్యర్థులను గెలిపిస్తాయి



## పదేళ్ల కేసీఆర్ పాలనలో దగపడ్డా తెలంగాణ

## బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

**బోధన్, ఫిబ్రవరి 5 ( జనంసాక్షి ) :** కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తాయని అయితే ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం బోధన్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు, 37వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం దగా పడటంతో పాటు బోధన్ అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చడం జరుగుతుందని అయితే ప్రతిపక్ష నాయకులు పనిగట్టుకొని ప్రభుత్వంపై బురద జల్లడం సిగ్గుచేటు అన్నారు. ఉచిత విద్యుత్ ను అందించడంతో పాటు మహిళలకు ఉచిత ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇంటి పథకం, రైతు భరోసా వట్టి వాటిని వంటి వాటిని అందించి ప్రజల సంక్షేమ కోసం పాటుప దుతున్న ఏకైక ప్రభుత్వంగా కాంగ్రెస్ గుర్తింపు సాధించి దన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మీర్ గౌస్ ను బారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మెన్ తాహెర్ బిన్ హాందాన్, నాయకులు పులి శ్రీనివాస్ రావ్, నాగేశ్వర్ రావ్, వకీల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడపగడపకు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రచారం



**ఆర్మూర్, ఫిబ్రవరి5 ( జనంసాక్షి):**ఆర్మూర్ మున్సిపాలిటీ లో బీఆర్ఎస్ దూకుడు పెంచింది.అన్ని వార్డుల్లో గులాబీ శ్రేణులుప్రచారాని హోరెత్తిస్తున్నాయి. ఆర్మూర్ మున్సిపాలిటీని ఎలాగైనా కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో ఉన్న బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్ని వార్డుల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గడప గడపకు తిరిగి గత పదేళ్లలో ఎమ్మెల్యేగా తాను ఆర్మూర్ పట్టణ అభివృద్ధికి చేసిన కృషిని ప్రజలకు వివరిస్తూ అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని జీవన్ రెడ్డి అర్థిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం ఆర్మూర్ పట్టణంలోని 7వ వార్డు క్రాంతి గౌడ్,9వ వార్డు ఎనోకు పాల్, 10వ వార్డ్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ నయిమ్మా, 28వ వార్డ్ లో నజియా తాసిన్ (అజీమ్) ను,29వ వార్డ్ లో మల్యాల వందన మాణిక్యం (రాజా బాబు) ను, 36 వ వార్డ్ లో మందుల స్వప్న (పోశెట్టి) ను, 01వ వార్డ్ లో ఉజ్మ వావబ్ (అఫ్జల్) ను, 14వ వార్డ్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అంజూమ్ నుజాహత్(మాలిక్ బాబా)ను , 17 వ వార్డ్ లో బేగం రహమత్ ఉన్నిస (నదీమ్)లను గెలిపించి ఆర్మూర్ మునిసిపల్ పీఠాన్ని ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ కు కట్టబెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కాగా అన్ని వార్డుల్లో ప్రజలు జీవన్ రెడ్డికి అఖండ స్వాగతం పలికారు. అన్ని వర్గాల ప్రజలు మేళతాళాలతో పెద్ద ఎత్తున చేసిన స్వాగత ప్రదర్శనలో మహిళలు బోనాలతో, యువకులు బైక్ ర్యాలీలతో పాల్గొని సందడి చేశారు. ఇదిలావుండగా ప్రతీ రోజు కాంగ్రెస్, బీజేపీ ల నుంచి వందలాది మంది జీవన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతుండడం తో గులాబీ శ్రేణుల్లో నయా జోష్ కనిపిస్తోంది.

# ఎల్లమ్మ దేవి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



ముత్తారం ఫిబ్రవరి 05(జనంసాక్షి) మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామ పరిధిలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ దేవి ఆలయ నిర్మాణానికి 50 వేల రూపా యల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు సింగరేణి ఉద్యోగి నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ గురువారం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో నిర్మించే నూతన ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలుగా నిలుస్తాయని ప్రజలందరికీ భక్తి భావం పెరుగుతుందని చెప్పారు. ఎల్లమ్మ దేవి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు ఇచ్చిన హామీల్ని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేకపోయింది

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 5 (జనం సాక్షి)** సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సిరిసిల్లలో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ పలువార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీల్ని ఏవి నెరవేర్చ లేకపో యిందన్నారు. నాలుగు వేల పెన్షన్ ఆడపడుచుకు తులం బంగారం ఇస్తానని వాగ్దానం చేసి ఇవ్వలేకపోయిందని, పచ్చి అబద్ధాలు చెప్పే కాంగ్రెస్ ను నమ్మవద్దని ప్రజలను ఉద్దేశించి అన్నారు, కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పేదవారికి ఏ రకమైన మేలు జరిగిందో అందరికీ తెలుసన్నారు. రెండు వందల పెన్షన్ నుండి రెండు వేల రూపాయలు తొలి ముఖ్యమంత్రి కేసీ ఆర్ చేసారన్నారు .బీడీల పెన్షన్, కెసిఆర్ కిట్ అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. టిఆర్ఎస్ పార్టీకి ముందు ఉన్నటువంటి ప్రభుత్వ హాయంలో బీడీ పెన్షన్ కూడా అందించ లేదన్నారు. నాలుగున్నర లక్షల మందికి బీడీ పెన్షన్ అందించిన ఘనత కెసిఆర్ దే అన్నారు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆడపిల్ల పెళ్లికి మేనమామ లాగా లక్షానూటపదహార్లు మాజీ సీఎం కేసీఆర్ అందించారన్నారు. . టిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలు 3400 కోట్ల ఆర్డర్ లు ఇచ్చి నేత కార్మికులను ఆదుకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో బతుకమ్మ చీరలు ఆర్డర్ అందించలేక నేతన్నల పొట్టగొట్టిందన్నారు. ప్రజలు గమనించి మేలు చేసిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే కేటీఆర్ వెంట బి, ఆర్, ఎస్ నాయకులు తోట తుల ఉమా, టిఆర్ఎస్ అభ్యర్థులు ఉన్నారు.

# కాంతి హై స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్




**ఆర్మూర్, ఫిబ్రవరి 5 ( జనంసాక్షి):** మున్సిపల్ పరిధి పెర్కిట్ లోని కాంతి హై స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ ను గురువారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు వివిధ రకాలైన ఆహార పదార్థాలను ప్రత్యక్షంగా తయారు చేసి వాటి తయారీ విధానాన్ని ఉపాధ్యాయని, ఉపాధ్యాయుల,తల్లిదండ్రుల సహకారంతో రుచికరంగా తయారు చేసి ఆహార పదార్థాలకు అయినటువంటి ఖర్చును దృష్టిలో పెట్టుకుని ధర నిర్ణయించి విక్రయించడం ద్వారా వచ్చిన లాభాన్ని అనాథాశ్రమానికి ఇవ్వాలని ఒక సదుద్దేశంతో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంతి హై స్కూల్ వ్యవస్థాపకులు, ప్రిన్సిపల్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ మా కాంతి హైస్కూల్లో ప్రతి విద్యార్థిని, విద్యార్థికి కేవలం చదువులు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలే కాక భవిష్యత్తులో వ్యాపారంగంలో రాణించడానికి అవసరమైన మెలకువలు వస్తువులు వాటి నాణ్యత, పెట్టుబడులు, లాభాలు మరియు సమాజంలో ఎలా అభివృద్ధి చెందాలో తెలుసుకునే విధంగా ప్రతి సంవత్సరం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా కాంతి హై స్కూల్ డైరెక్టర్ వేల్పూర్ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఉద్యోగ అవకాశాలకు కొరకు ఎదురు చూడకుండా మనమే ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగి వ్యాపార రంగంలో కొత్త పంతాను ఏర్పరిచే విధంగా విద్యార్థిని, విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలో సీఎం కప్ క్రీడలు

## 7, 8 తేదీల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహణ



**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడలు ఈ నెల 7 మరియు 8 తేదీలలో మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీజా రెడ్డి, ఎంఈఓ దాసరి లక్ష్మి తెలిపారు. ఈ క్రీడల్లో మండల స్థాయి ఎంపిక పోటీల ద్వారా ఎంపికైన మంథని నియోజకవర్గంలోని 10 మండలాల క్రీడాకారులు పాల్గొననున్నారు. మంథని అర్బన్, మంథని రూరల్, కమాన్పూర్, ముత్తారం, రామగిరి, మల్హర్ రావు, కాటారం, మహా ముత్తారం, మహాదేవపూర్ మరియు పలిమేల మండలాల నుంచి క్రీడాకారులు పోటీల్లో తలపడనున్నారు. 7వ తేదీన మహిళలు, బాలికల విభాగంలో కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. 8వ తేదీన పురుషులు, బాలుర విభాగంలో కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలు జరగనున్నట్లు తెలిపారు.

# పోతుగల్‌లో గృహప్రవేశానికి సిద్ధమైన ఇందిరమ్మ ఇల్లు

## పరిశీలించిన సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్



**ముస్తాబాద్ ఫిబ్రవరి 5 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నూతనంగా నిర్మించిన ఇల్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉండడంతో గురువారం రోజున గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ, శ్రీనివాస్ కలిసి ఆ ఇల్లును పరిశీలించారు. ఇల్లు పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తవడంతో, పనుల నాణ్యత, వసతుల స్థితిగతులను వారు క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రభుత్వం పేదలందరికీ సొంత ఇల్లు కల్పించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకం ద్వారా లబ్ధిదారులకు మెరుగైనవసతులు కల్పించబడుతున్నాయని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇల్లు అన్ని సదుపాయాలతో సిద్ధంగా ఉండటంపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు అనమేని రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మామిండ్ల ఆంజనేయులు,మాజీ వార్డు సభ్యుడు దేవయ్య,రేపాక బాలనర్స్, గ్రామ సెక్రటరీ ఆఫర్,హౌసింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు ఇలాంటి పథకాల ద్వారా గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు భద్రతతో కూడిన నివాసం లభిస్తున్నదని, మిగతా లబ్ధిదారుల ఇళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

# చీకోడు గ్రామంలో వారసంత ప్రారంభం

## సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు



**ముస్తాబాద్ ఫిబ్రవరి 5 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామంలో గురువారం రోజున గ్రామ వారసంత (అంగడి)ను ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఆశ రంజిత్‌తో పాటు పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని సంతను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు అవసరమైన అన్ని రకాల కూరగాయలు, పండ్లు, ఇతర నిత్యావసర వస్తువులు ఇకపై గ్రామంలోనే అందుబాటులో ఉంటాయని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని అన్నారు. అలాగే చుట్టుపక్కల గ్రామాల రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను చీకోడు గ్రామ సంతకు తీసుకువచ్చి విక్రయించుకునే అవకాశం కల్పించబడి ందని పేర్కొన్నారు.వారసంత ప్రారంభం గ్రామ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, రైతులు?వినియోగదారుల మధ్య నేరుగా లావాదేవీలకు దోహదపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఇంటి నుండి కొనుగోళ్లు చేసి గ్రామ సంతను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.గ్రామాభివృద్ధి దిశగా తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని గ్రామ పెద్దలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలలో....బాండ్ పేపర్‌పై ప్రజలకు హామీ



**మెట్ పల్లి ఫిబ్రవరి 5(జనం సాక్షి)**మెట్‌పల్లి మున్సిపాలిటీ 26వ వార్డులో ఎన్నికల వాతావరణం రోజురోజుకు ఆసక్తికరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో 26వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఏశమేని గణేష్ ప్రజలకు నేరుగా జవాబుదారీతనం చూపిస్తూ, బాండ్ పేపర్‌పై స్పష్టమైన హామీలతో ముందుకొచ్చారు.భారత ప్రభుత్వం జారీ చేసిన నాన్–జుడీషియల్ స్టాంప్ పేపర్‌పై రాసి, ప్రజల ముందు ప్రకటించిన ఈ హామీ పత్రం ప్రస్తుతం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల్లో గెలిచిన అనంతరం 26వ వార్డు అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుంటానని ఈ హామీ పత్రంలో స్పష్టం చేశారు.వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పేదల సంక్షేమం వంటి అంశాలపై క్రమబద్ధమైన చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైతే తానే బాధ్యత వహిస్తానని స్పష్టంగా పేర్కొనడం విశేషం.ఇలాంటి బాండ్ పేపర్ హామీలు స్థానిక రాజకీయాల్లో అరుదుగా కనిపిస్తాయని, ఇది ప్రజల పట్ల అభ్యర్థి నిబద్ధతకు నిదర్శనమని పలువురు స్థానికులు అభిప్రాయపడుత ఎన్నారు."మాటలకే పరిమితం కాకుండా రాతపూర్వక హామీ ఇవ్వడం ధైర్యమైన నిర్ణయం" అని వార్డు వాసులు పేర్కొంటున్నారు.

# 12న జరుగనున్న సార్వత్రిక సమ్మెలో బిఎమ్ఎస్ పాల్గొనదు



**గోదావరిఖని, జనంసాక్షి** :రామగుండం ఏరియా.ఎ పరిధి జి.డి.కే. 2ఏ గని పై సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ద్వారా సమావేశం కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించారు .సమావేశంలో ముఖ్య అతిథిగా యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ ఫిబ్రవరి 12వ తారీకున వామపక్ష కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు జరపతలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక, రాజకీయ ప్రేరేపిత సమ్మెలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ పాల్గొనదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులు గురించి పూర్తి వివరణ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం 29 పాత బూజు పట్టిన కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో దేశంలో ఉన్న సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు శ్రామికులకు ఆదర్శవంతమైన చట్టాలను తీసుకువచ్చిన 4 కొత్త లేబర్ కోడుల గురించి పూర్తి వివరణతో తెలిపినారు. దేశంలో పనిచేస్తున్న సుమారు 40 కోట్ల మంది సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు శ్రామికులకు వర్తించే విధంగా కార్మిక శ్రామిక ఆకర్షణగా ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఉన్నాయని తెలిపినారు?4 లేబర్ కోడులు – పూర్తి వివరణ ?కేంద్ర ప్రభుత్వం "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" (వ్యాపార సౌలభ్యం) మరియు కార్మికుల సంక్షేమం రెండింటినీ దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేసింది.వేతనాల కోడ్ (ద కోడ్ వేజెస్, 2019)ఇది జీతాలు, బోనస్‌లకు సంబంధించినది.అందరికీ కనీస వేతనం: ఇంతకు ముందు కొన్ని రంగాలకే పరిమితమైన కనీస వేతన చట్టం, ఇప్పుడు అన్ని రకాల పరిశ్రమలు, ఉద్యోగులకు వర్తిస్తుంది.సకాలంలో జీతాలు కార్మికులకు నిర్ణీత సమయంలోగా జీతాలు చెల్లించాలని ఉన్నదని తెలిపినారు.సమాన పనికి సమాన వేతనం:లింగ భేదం లేకుండా (స్త్రీ,పురుషులు) ఒకే పనికి సమాన వేతనం ఇవ్వాలి.సామాజిక భద్రత కోడ్ (ద కోడ్ ఆన్ స్పెషల్ సెక్యూరిటీ, 2020)ఇది కార్మికులభవిష్యత్తు,ఆరోగ్య భద్రతకు సంబంధించినదని,గిగ్ వర్కర్లకు రక్షణ, స్విగ్గీ, జొమాటో, ఓలా, ఊబర్ వంటి సంస్థలలో పనిచేసే 'గిగ్ వర్కర్ల'కు మరియు అసంఘటిత రంగ కార్మికులకు మొదటిసారిగా సామాజిక భద్రత (ఈ ఎస్ ఐ సి, పిఎఫ్ వంటివి) కల్పించారు.అందరికీ ఈఎస్ఐ (ఈఎస్ఐ) ప్రమాదకరమైన పనులు చేసే అన్ని సంస్థలలోని కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం తప్పనిసరిగా ఉంటుందని తెలిపినారు.

గ్రాట్యుటీ (గ్రాట్యుటీ) ఇంతకుముందు 5 సంవత్సరాలు పనిచేస్తేనే గ్రాట్యుటీ వచ్చేదని, ఇప్పుడు కాంట్రాక్ట్ ఉద్యోగులకు, జర్నలిస్టులకు పరిమితిని తగ్గించే అవకాశం ఉందని బి.ఎం.ఎస్ కృషి చేస్తుందని తెలిపినారు.పారిశ్రామిక సంబంధాల కోడ్ (ద ఇండస్ట్రియల్ రిలేషన్ కోడ్,2020)ఇది కంపెనీలు మరియు కార్మిక సంఘాల మధ్య సంబంధాలకు సంబంధించినది.(ఇది కొంత వివాదాస్పదమైనది).హైర్ అండ్ ఫైర్ (హైర్ అండ్ ఫైర్ ): 300 మంది వరకు కార్మికులు ఉన్న కంపెనీలు, ప్రభుత్వం అనుమతి లేకుండానే ఉద్యోగులను తొలగించవచ్చు లేదా కంపెనీని మూసివేయవచ్చు (ఇంతకు ముందు ఈ పరిమితి 100 మందిగా ఉండేది) దీనివల్ల ఉద్యోగ భద్రత తగ్గుతుందనేది ప్రధాన ఆరోపణ ఉన్నదని?సమ్మె నిబంధనలు: కార్మికులు సమ్మెకు వెళ్లాలంటే 14 రోజుల ముందుగానే నోటీసు ఇవ్వాలి. ఇది ఆకస్మిక సమ్మెలను నివారిస్తుంది.వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ (ద ఆక్యుపేషనల్ సేఫ్టీ హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్ 2020)?ఇది పని ప్రదేశంలో భద్రతకు సంబంధించినది. ?పని గంటలు: రోజుకు గరిష్టంగా 8గంటల పని దినం ఉండాలి. ఓవర్ టైం చేస్తే దానికి రెట్టింపు వేతనం ఇవ్వాలి. (ముఖ్యంగా పారిశ్రామిక సంబంధాల కోడ్) కొన్ని నిబంధనలు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని, వాటిని మార్పు చేయాలని కేంద్ర మంత్రికి వినతి పత్రం ఇచ్చామని, మంత్రి హామీ ఇచ్చారని తెలిపినారు రాజకీయ కారణాలతో చేసే సమ్మెలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ పాల్గొనడం లేదని తెలిపినారు. తాట్ల లక్ష్మయ్య పిట్ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నాయకులు సంగాని సాంబయ్య జాయింట్ సెక్రెటరీ, ఎల్లావుల కోటయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ, పల్లె రవి,ఆరెల్లి శ్రీకాంత్, కుమ్మరి నాగేష్, కే.వేణుమాధవ్,చీకట్ల మల్లేష్,ఆర్.నరేష్, బండారి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ పేపర్ల ముద్రణను పరిశీలించిన అదనపు కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (జనం సాక్షి)**కామారెడ్డిలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ పరిశీలన మున్సిపల్ ఎన్నికలు 2026 నిమిత్తం కామారెడ్డిలో జరుగుతున్న బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ నాణ్యత, భద్రతా ప్రమాణాలు, సీల్ విధానం, లెక్కింపు , ప్యాకింగ్ ప్రక్రియలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ జరగాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఎన్నికల విభాగానికి చెందిన సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## న్యాయవాదుల విధుల బహిష్కరణ

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 05(జనంసాక్షి) :**
చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యురాలు యువ మహిళా న్యాయవాది స్వప్న ను దుండగులు అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ దారుణ హత్యకు నిరసనగా గురువారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు.న్యాయవాదులపై జరుగుతున్న దాడులకు హేయమైన చర్య అని, వారి రక్షణ కోసం ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొయిని భూమయ్య ,న్యాయవాదులు భూసారపు బాల కిషన్ ప్రసాద్, మాడూరి ఆంజనేయులు, పడాల శ్రీరాములు,ఆకారపు సరోత్తం రెడ్డి, జోగుల రమేష్, చిలుక ఆనంద్,వంగళ యుగేందర్ రెడ్డి,వేముల స్నేహ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ పై దృష్టి



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 05(జనంసాక్షి) :**




పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష సూచన మేరకు బోస్ ఫెలోషిప్ అనే కార్యక్రమంలో భాగంగా శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు గత కొన్ని రోజులుగా బోస్ ఫెలోషిప్ యంగ్ లీడర్స్ క్లబ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ పెగడపల్లి,స్కూల్ ఆరవ ఏడో తరగతి విద్యార్థులకు కొన్ని స్కిల్స్ ఆక్టివిటీలు చేపించడానికి వారానికి రెండు రోజులు రెండు గంటల చొప్పున నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా, గురువారం,పేరెంట్స్ స్టూడెంట్స్ పాఠశాల హెచ్ఎం,తో విద్యా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్, మాట్లాడుతూ డిగ్రీ చదువుకునే విద్యార్థులు తమ గ్రామంలోని పాఠశాలలకు వెళ్లి వారానికి రెండు రోజులు రెండు గంటలు విద్యార్థులకు కింగ్స్ నేర్పడం వలన డిగ్రీ విద్యార్థులకు కూడా లీడర్షిప్ క్వాలిటీస్ స్కిల్స్ పెరుగుతాయ ని చెప్పడంతో పాటు ఇంత మంచి కార్యక్రమాన్ని సూచించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం జగదీశ్వర చారి ,ఇన్చార్జ్ హెచ్ఎమ్ కోటేశ్వరరావు ,గుండు కృష్ణమూర్తి,బోస్ ఫెల్లోస్ రమాదేవి, కావ్య, హరీష్,పేరెంట్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే బిరుదు 2వ వర్ధంతి వేడుకలు

సుల్తానాబాద్,ఫిబ్రవరి 05(జనంసాక్షి) :
పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు రెండవ వర్ధంతి వేడుకలను సుల్తానాబాద్,లో ఘనంగా నిర్వహించారు.గురువారం సుల్తానాబాద్ లోని 'బిరుదు' స్మృతి వనంలో కుటుంబసభ్యులు, అభిమానులు ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# భీంగల్ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ - కాంగ్రెస్ వచ్చాక అభివృద్ధి శూన్యం

### 200 కోట్లతో భీంగల్ రూపురేఖలు మార్చింది కేసీఆర్ ప్రభుత్వమే



**భీంగల్ నిజామాబాద్ బ్యూరో: జనంసాక్షి, ఫిబ్రవరి 5:** భీంగల్ మున్సిపాలిటీ అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని, గత రెండేళ్లుగా కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పనులన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. భీంగల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 12, 7, 11 వార్డుల లో ఃఖీూ బలపరచిన అభ్యర్థులు మల్లెల అనుపమ ప్రసాద్, అస్లాం, రాజునాయక్ లను గెలిపించాలని కోరుతూ నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంగా ఉన్న భీంగల్ ను మున్సిపాలిటీగా మార్చి, కేసీఆర్, కేటీఆర్ సహకారంతో సుమారు 200 కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని, మొదటి విడతలో 25 కోట్లతో 80% వీధుల్లో సీసీ (అఅ) రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి మురికి కూపంగా ఉన్న భీంగల్ ను సుందరంగా తీర్చిదిద్దాము, ఆర్ అండ్ బి శాఖ ద్వారా 20 కోట్లతో 4 లైన్ల రోడ్లు, సెంట్రల్ లైటింగ్, డివైడర్లతో భీంగల్ కు పట్టణ కళ తీసుకువచ్చాము అని అన్నారు. ఃతీబ ప్రభుత్వ హయాంలోనే 30 కోట్లు వెచ్చించి పోచంపాడ్ ప్రాజెక్ట్ నుండి నీళ్లు తెచ్చి, ఇంటింటికి నల్లా ద్వారా స్వచ్ఛమైన నీటిని అందించి ఆడబిడ్డల 60 ఏళ్ల తాగునీటి గోసను తీర్చాము.పేదలకు ఉచిత వైద్యం కోసం 40 కోట్లతో ఆసుపత్రి మంజూరు చేసి 80% పనులు పూర్తి చేశాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా మిగతా పనులు చేయకుండా పేదలకు వైద్యాన్ని దూరం చేసింది.ట్రాఫిక్ కష్టాలు తీర్చడానికి 6 కోట్లతో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు (70% పూర్తి) కాంగ్రెస్ హయాంలో ఆగిపోయాయి. కాంగ్రెస్ హయాంలో మూతపడ్డ డిపోను, కోటి రూపాయలతో తిరిగి తెరిపించాం. కానీ ఇప్పుడు కాంగ్రెస్ వచ్చాక మళ్ళీ డిపోను మూసివేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. మిగిలిపోయిన సీసీ రోడ్ల పనులకు అసెంబ్లీ ఎన్నికల ముందే మేము 10 కోట్లు (ఉనీ ఔనీ. 548) మంజూరు చేశాం.రెండేళ్లుగా ఆ పనులు ఆపేసిన కాంగ్రెస్, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు రాగానే హడావుడి శంకుస్థాపనలు చేస్తూ డ్రామాలు ఆడుతోంది. ఎన్నికలు లేకుంటే పనులు చేయరా? అని ఎమ్మెల్యే ప్రశ్నించారు.మహిళలకు రూ. 2500, రూ. 4000 పెన్షన్, తులం బంగారం,కొత్త పెన్షన్లు ప్రారంభం, 2 లక్షల రుణమాఫీ, రైతు బంధు పెంపు, నిరుద్యోగ భృతి వంటి ఏ ఒక్క హామిని కాంగ్రెస్ నెరవేర్చలేదు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలం అయ్యిందన్నారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడిస్తేనే వాళ్లకు ప్రజల కోపం అర్థమవుతుంది. అప్పుడే హామీల అమలుకు దిగివస్తారు అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేవుడి పేరు మీద రాజకీయాలు చేయడం తప్ప, తెలంగాణ అభివృద్ధికి అదనంగా ఒక్క పైసా కూడా ఇవ్వలేదని విమర్శించారు.అభివృద్ధి చేసిన ఃఖీూ పార్టీని ఆదరించాలని, కారు గుర్తుకు ఓటు వేసి ఃఖీూ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రజలను కోరారు.

# కాలనిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఏసీపీ రమేష్




**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** రామగుండం కార్పొరేషన్ ఎలక్షన్స్ - 2026 దృష్ట్యా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గురువారం గోదావరిఖని సబ్ డివిజన్ అధికారి ఏసిపి మడత రమేష్ పరిశీలించారు. సింగరేణి ఉన్నత పాఠశాల, సంతోష్నగర్లోని పాఠశాల, వెంకట్రావుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల తదితర పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద గల మౌలిక సదుపాయాల ఏర్పాటు, బందోబస్తు, ఎన్నికల నిర్వహణ,ఎ లా అండ్ ఆర్డర్ గురించి చర్చించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా అవసరమైన అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. ఆయన వెంట గోదావరిఖని-2 టౌన్ సీఐ ఎన్. ప్రసాదరావు తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు చేసే ఏకైక పార్టీ సీపీఐ

### ○సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ○16వ డివిజన్ సీపీఐ అభ్యర్థి కడారి స్వప్నలింగయ్యను గెలిపించండి



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 05 (జనంసాక్షి):**
పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించే ఏకైక పార్టీ సీపీఐ పార్టీనేనని జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. గురువారం ప్రెస్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌతమ్ గోవర్ధన్తో కలిసి మాట్లాడారు. ఇటివల సీపీఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అనేక సాగునీటి ప్రాజెక్టుల సాధనలో పోరాటాలు చేసి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడిందన్నారు. అలాగే రామగుండం కార్పోరేషన్ పరిధిలోని 16వ డివిజన్లో సీపీఐ పార్టీ కార్పోరేటర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కడారి స్వప్నలింగయ్యను డివిజన్ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. డివిజన్లో నెలకొన్న సమస్యలు తమ పార్టీ తరుపున పరిష్కరించే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. డివిజన్లో డ్రైనేజీలు, చెత్తకుండీలను ఏర్పాటు, మంచినీటి సౌకర్యం తదితర సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. 16వ డివిజన్ ప్రజలు మొట్టమొదటిసారిగా సీపీఐ పార్టీ నుండి పోటీ చేస్తున్న కంకికొడవలి గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో 16వ డివిజన్ కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి కడారి స్వరూపలింగయ్య, ఏఐటియూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు, కేంద్ర ఉపాధ్యక్షులు ప్రకాష్, కమాన్పూర్ మండల కార్యదర్శి కంది రాజారత్నయ్య, సెంట్రల్ సెక్రెటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బుర్ర తిరుపతి, నాయకులు భాస్కర్ల అన్నారావు, గంధం సాంబశివరావు , కంది గట్ల సమ్మయ్య, కోండ్ర సత్యనారాయణ, ఇల్లూటూరి పుల్లయ్య, మామిడి మహేందర్, ఆంజనేయులు, తాళ్లపెల్లి నారాయణ, ఎజ్జరాజయ్య, సాగే కృష్ణ, రాజ్ కుమార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్రానికి ఇచ్చింది గాడిద గుడ్డే





- రాష్ట్రంలో బిజెపి బీఆర్ఎస్ నది ఫెవికాల్ బంధం
- తెలంగాణ రైతాంగం కోసం కోట్లాది నిధులు వెచ్చించాం
- 12 ఏళ్లలో బీజేపీ పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వాల కన్నా రెండేళ్లలో మేమే ఎక్కువ చేశాం
- మరో ఎనిమిదేళ్లు రాష్ట్రంలో అధికారం మాదే
- మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలి
- గుమ్లాపూర్ లో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**చొప్పదండి, ఫిబ్రవరి 5( జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుండి నేటి వరకు 12 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఇచ్చింది గాడిద గుడ్డే అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి బాట కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు కేంద్రమంత్రి బండి సంజయ్, నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు అరవిందులు రాష్ట్ర అభివృద్ధికి తెచ్చేదేం లేదని, మోదీ ముందు మాట్లాడే ధైర్యం వాళ్లకు
లేదని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆరెస్ ది ఫెవికాల్ బంధం అని కాంగ్రెస్ ను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆరెస్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. రెండేళ్లలో ఏం చేశారని బీజేపీ, బీఆరెస్ మమ్మల్ని ప్రశ్నిస్తున్నాయని పదేళ్లలో బీఆరెస్ ఏం చేసింది, పన్నెండేళ్లల్లో మోదీ ఏం చేశారో చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. రెండేళ్లలో మేం ఏం చేశామో చెబితే మీ గుండెలు పగులుతాయని అన్నారు. నిరుద్యోగులకు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని 70 వేల మంది తలలు లెక్కపెడదాం ధైర్యముంటే ఎల్బీ స్టేడియంకు రావాలని అన్నారు.వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని,హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచామని, చొప్పదండిలో డిగ్రీ కాలేజీ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు 25 లక్షల 35 వేల మంది రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేశామని, 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందించామని, కేవలం రైతుల కోసమే రెండేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేశామని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించామని ,వరి వేస్తే ఉరి అని మీరంటే.. రైతులు పండించిన ప్రతీ గింజ మా ప్రభుత్వం కొంటుందని , వ్యవసాయం పండుగ చేసి చూపిస్తున్నామని చెప్పారు. ఆడబిడ్డలు కట్టుకునే చీరల్లో కూడా గత ప్రభుత్వంలో కమిషన్లు తీసుకున్నారని విమర్శించారు.మా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కోసం రెండేళ్లల్లో రూ. 9 వేల కోట్లు ఖర్చు చేశామని, రెండేళ్లలో రూ. 27 కోట్లు మహిళలకు రుణాలు అందించి వ్యాపారంలో ప్రోత్సహిస్తున్నామని, పేర్కొన్నారు . ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని పదేళ్లు అంది వచ్చిన అధికారాన్ని అవకాశాన్ని ఉపయోగించుకుని బీఆరెస్ నాయకులు వేల కోట్లు సంపాదించుకున్నారు తప్ప ప్రజలకు చేసిందేం లేదని గ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ఇప్పుడు వాళ్లు విషం చిమ్ముతున్నా రని, పదేళ్లలో కనీసం పేదలకు డబుల్ బెడ్రూంలు కూడా ఇవ్వ లేదని,ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చుకుంటున్నామని ,రైతులకు ఉచిత కరెంట్ కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి, డీకే అరుణ లు మీ జాతీయ నాయకులందరినీ తీసుకువచ్చిన మా కాంగ్రెస్ కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా బీజేపీని గెలవకుండా చేస్తారని ఆయన జోష్యం చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆరెస్ అవయవ దానం చేసి బీజేపీని 8 స్థానాల్లో గెలిపించిందని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసి కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేయాలని కేంద్రానికి పంపించామని ఆరు నెలలైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు .కాళేశ్వరం కేసీఆర్ కు ఏటీఎంగా మారిందన్న ప్రధాని ఎందుకు సీబీఐ విచారణ చేపట్ట లేదని ,ఫార్ములా ఈ రేసు కేసులో ఎవా పై విచారణకు అనుమతి కోరుతూ లేఖ రాస్తే ఇప్పటికే స్పందన లేదని అన్నారు. రాష్ట్రాన్ని దోచుకుని అప్పులపాలు చేసి పోయి కెసిఆర్ ఫామ్ హౌస్ లో పడుకొని అసెంబ్లీకి రాకుండా నెలసరి వేతనం పొందుతున్నాడని అన్నారు. మందు అప్పట్లోలేనే.. మూలుగుడు మునుపటోలేనే అన్నట్లు కేసీఆర్ వ్యవహార శైలి ఉందని అన్నారు. 2027 లో గోదావరి పుష్కరాలు రాబోతున్నాయని బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ఆలయాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎకో టూరిజంను అభివృద్ధి చేసి పర్యాటక క్షేత్రంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. మేడారం సమ్మక్క- సారలమ్మ దర్శనానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రాలేదని ప్రశ్నించారు.
పేదోళ్ల దేవుళ్లను మొక్కేందుకు వాళ్లకు నామోషని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆరెస్ ఎన్ని శాపనార్ధాలు పెట్టినా మరో ఎనిమిదేళ్లు అధికారం మాదేనని ఆయన జోష్యం చెప్పారు. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని,కరీంనగర్ కు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని, వరంగల్, కరీంనగర్ జంట నగరాలుగా అభివృద్ధి చేసి రెండింటి మధ్యలో డంప్ యార్డు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీ నుంచి కరీంనగర్ మున్సిపల్ అభివృద్ధికి ఏం నిధులు తెచ్చారో బండి సంజయ్ చెప్పాలని అన్నారు. ఎవ్వరు ఏం ఇచ్చినా ఇవ్వకపోయినా తెలంగాణ అభివృద్ధి ఆగదని ,మున్సిపల్ ఎన్నికల్లో మంచి వాళ్లను ఎన్నుకొని చొప్పదండి కరీంనగర్ కార్పొరేషన్ లపై కాంగ్రెస్ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ ,ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మక్కాన్సింగ్ ఠాగూర్, విజయ రమణారావు ,కవంపల్లి సత్యనారాయణ, సంజయ్ కుమార్, ఎమ్మెల్సీలు నాయిని రామచంద్ర రెడ్డి ,బల్మూరు వెంకట్, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ నేరెళ్ల శారద, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యేలు కోడూరు సత్యనారాయణ గౌడ్, ఆరెపల్లి మోహన్ జిల్లా నాయకులు ప్రణవ్ ,ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ...శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా?

- కరీంనగర్ కు రూ.1400 కోట్లు విడుదల చేశానని చెప్పడం పెద్ద జోక్..
- రెండేళ్ల పాలనలో కరీంనగర్ కు నయాపైసా ఇయ్యలే..
- మీకు చేతగాదని ఒప్పుకుంటే కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం..
- కమలం లక్ష్మీ అమ్మవారి పువ్వు .. స్వస్తిక్ శుభసూచికం..
- బ్యాలెట్ లో పువ్వు పై స్వస్తిక్ గుర్తు గుద్దితే అన్నీ శుభ సూచకాలే..




**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 05 (జనంసాక్షి) :**
కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో కరీంనగర్ కు రూ.1400 కోట్లు ఇచ్చానంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలాడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సీఎంకు నిజంగా దమ్ముంటే ఆ నిధులు ఎప్పుడు ఇచ్చారు? ఏయే అభివృద్ధి పనులకు ఖర్చు చేశారు? అనే వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 'నన్ను కోసినా నయాపైసా లేదని పదేపదే చెప్పిన రేవంత్ రెడ్డికి నిధులు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో కేసీఆర్, కేటీఆర్ లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని కేంద్రాన్ని నిందించడం విచిత్రంగా ఉందన్నారు. రేవంత్ రెడ్డి మీలో రోశం, పౌరుషం చచ్చిపోయిందా? కేసీఆర్ పంపే మూటలతోనే ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా? అందుకే ఆ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటే చెప్పండి. కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తాం. మా భుజం మీద తుపాకీ పెట్టి ఇతరులను కాలుద్దామంటే, ఆ ట్రాప్ లో ఇరుక్కోవడానికి మేం సిద్ధంగా లేం. సీఎంకు రోషం, పౌరుషం చచ్చిపోయిందని ఒప్పుకుంటారా?. కేసీఆర్ పంపే మూటలను ఢిల్లీకి పంపి సీఎం సీటును కాపాడుకుంటున్నారా? అందుకే కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయలేకపోతున్నానని ఒప్పుకుంటారా?. మీకు చేతగాదని ఒప్పుకుంటే కేసీఆర్ కుటుంబం సంగతి మేం చూస్తామని అన్నారు. కరీంనగర్, వరంగల్ పట్టణాలను జంట నగరాలుగా మార్చి డంపింగ్ యార్డ్ ను తరలిస్తానని సీఎం చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. డంపింగ్ యార్డు తరలింపు కోసం కేంద్రం నుండి రూ.50 కోట్లు మంజూరు చేయించడంతోపాటు చెత్త బయో మైనింగ్ కోసం మరో రూ.18 కోట్లు విడుదల చేసినా? ప్రత్యామ్నాయ స్థలం చూపకుండా కాంగ్రెస్ ప్రభుత్వమే అడ్డుకుంటోందని ఆరోపించారు.
మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రోజు బొమ్మకల్ అంబేద్కర్ విగ్రహంవద్ద నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. 6, 34 డివిజన్ల అభ్యర్థుల పక్షాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కరీంనగర్ కు వచ్చారు. ఆయన ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేశారా? మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ, అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలిచ్చారా? అని పేర్కొన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ.1500 కోట్లు తెచ్చిన. ఏయే పనులు చేశానో వివరాలతోసహా బుక్ లెట్ ప్రింట్ చేయించి ఇంటింటికీ పంపుతున్నా. మొన్నటికి మొన్న నీళ్ల కోసం రూ.134 కోట్లు తెచ్చిన. ఇదిగాకుండా కార్పొరేషన్ కు మరో రూ.50 కోట్లు తెచ్చిన. కరీంనగర్ కు వచ్చిన రేవంత్ రెడ్డి వచ్చి బండి సంజయ్ 7 రూపాయలైనా తెచ్చాడా? అని అడుగుతున్నడు, నేను చేసిన అభివృద్ధి, తెచ్చిన నిధుల వివరాలన్నీ బుక్ లెట్ రూపంలో మీ ఇంటికి పంపుతున్నా. సచివాలయానికి పంపుతున్నా. చదువుకోవాలని అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నయాపైసా ఇయ్యని రేవంత్ రెడ్డి కరీంనగర్ కు రూ.1400 కోట్లు ఇచ్చినట్లు చెప్పడం విడ్డూరం. అంతేగాకుండా కరీంనగర్ ను వరంగల్ ను జంటనగరాలుగా మారుస్తానని, డంప్ యార్డ్ ను తరలిస్తానని చెప్పడం పెద్ద జోక్ అన్నారు.రేవంత్ రెడ్డికి దమ్ముంటే కరీంనగర్ కు రెండేళ్లలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఏయే అభివృద్ధి పనులు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని కేంద్ర మంత్రి బండి తెలిపారు.